# రాష్ట్రంలో భానుడి భగభగలు..

### 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు

మొన్నటి వరకు వర్షాలతో కాస్త తెరిపినిచ్చిన భానుడు మళ్లీ నిప్పులు కురిపిస్తున్నాడు. మంగళవారం 33 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తర తెలంగాణలో రాబోయే నాలుగు రోజులపాటు ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.




తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 23 -04-2025 పేజీ :-20


# నాలుగు మండలాల్లో 5,905 దరఖాస్తులు

- మే మొదటివారంలో మరో 28 మండలాల్లో భూభారతి పైలట్
- యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక
- ప్రతిసోమవారం బిల్లుల చెల్లింపు
- 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారి పర్యవేక్షణ
- ఎల్ ఆర్ ఎస్ గడువు పెంచబోం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 22:ప్రభుత్వ ఆలోచనలు ,ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర సచివాలయం

మిగతా 2లో



# ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హుల

### ఎంపిక: తహసీల్దార్ అబ్దుల్ నజీమ్ ఖాన్

సిర్గాపూర్ ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా

సిర్గాపూర్ మండల పరిధిలోని జమ్లా తండా, చీమలపాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయల్లో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ జరిగింది. ఎంపిక ప్రక్రియకు స్పెషల్ ఆఫీసర్ తహశీల్దార్ అబ్దుల్ నజీమ్ ఖాన్ హాజరయ్యారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు దరఖాస్తూ పెట్టు కున్న లబ్ధిదారుల ఇంపిక కొరకు గ్రామాలల్లో పర్యవేక్షించి లబ్దిదారుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రేవెన్యూ ఇన్స్పెక్టర్ మదన్, పంచాయితీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం దళారుల చట్టం కాదు రైతుల చుట్టం

### ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

### మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సు

### సమగ్ర అధ్యయన చట్టమే రైతుల భూభారతి చట్టం



యాచారం, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి): ధరణి చట్టాన్ని తొలగించి బంగాళాఖాతంలో పడేస్తామని ఈ రోజున్న ముఖ్యమంత్రి, ఆ రోజున్న పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారని ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో భూభారతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ధరణి వల్ల రైతాంగానికి ఇబ్బందులు

2లో

## భూ భారతి చట్టం దళారుల చట్టం కాదు రైతుల చుట్టం

తలెత్తుతాయని సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతే ప్రభుత్వం ధరణి చట్టాన్ని తొలగించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం వల్ల రైతాంగానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల చుట్టంగా ఉంటుందని భూ భారతి చట్టంలో మధ్యవర్తుల, దళారీల, ఏ రాజకీయ నాయకుల ప్రమేయం ఉండబోదన్నారు. తప్పుడు పత్రాలను సృష్టించి రైతుల భూముల్ని మరుసటి రోజే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి వీలు లేదన్నారు. ధరణి చట్టంలో గత ప్రభుత్వం రైతుల హక్కుల్ని కాల రాసిందని అన్నారు. హక్కుల రికార్డులు తప్పులు తడకగా ఎక్కడైనా నమోదైతే భూభారతి చట్టంతో వాటిని రైతులు సరిచేసుకోవచ్చు అన్నారు. గత ప్రభుత్వంలో ధరణి ద్వారా ఇష్టారాజ్యంగా వ్యవహరించారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి అవకాశాలకు తావు లేదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దళితుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వ భూములను పంచిపెడితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం వాటన్నిటిని అమ్ముకుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదని రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, భూదాన్ భూములు, వక్ఫ్ భూములు, ఎండోమెంట్ భూములు పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం కాంగ్రెస్ ప్రభుత్వం కలెక్టర్లకు అధికారం ఇచ్చిందన్నారు. ఫార్మాసిటీలో నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉన్న భూముల్లో.. భూములు ఇష్టం ఉంటేనే అమ్ముకోవాలని ఇష్టం లేకుంటే ఇవ్వకుండా ఉండాలని రైతుల్ని కాపాడే బాధ్యత తనదే అన్నారు. ఫార్మాసిటీలో ఇక్కడి రైతులంతా కష్టాల్లో కన్నీరు పెట్టారని గుర్తు చేశారు. 2500 ఎకరాలు న్యాయస్థానంలో ఉందని రైతాంగానికి న్యాయస్థానంలో న్యాయమే జరుగుతుందన్నారు. న్యాయం జరగని పక్షంలో రైతులకు అండగా ఉంటానని ఇందులో సందేహాలకు తావు లేదన్నారు. 2500 ఎకరాల భూములను నిషేధిత జాబితాలో నుంచి తొలగించి ఆన్లైన్లో పొందుపరిచి రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, డైరెక్టర్ మస్కు నరసింహ, ఆర్డిఓ అనంతరెడ్డి, తాహసిల్దార్ అయ్యప్ప, మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, నాయకులు ఉప్పల భాస్కర్ గుప్తా, అమృత సాగర్, వరికుప్పల సుధాకర్, ముచ్చర్ల సంపత్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిఎస్ ఇంటర్ ఫలితాల్లో పరం - పరగా కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

సిర్గాపూర్ ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని కెజిబివి కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలల్లో పరం పరగా ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంతోషి కుమారి తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో యు. నందిని (975/1000), పి. సోనిక (961/1000), జె. జ్యోతి (941/1000), బి. శ్వేత (937/1000), ఎం. జయశ్రీ (921/1000) సాధించారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో పి. అనూష (444/470), ఎస్. లక్ష్మి చైతన్య (405/440) విద్యార్థులు సాధించిన ఫలితాల పట్ల స్పెషల్ ఆఫీసర్ సంతోషి కుమారి, పి.జి.సి.ఆర్.టిలు అభినందనలు తెలిపారు.

# నాలుగు మండలాల్లో 5,905 దరఖాస్తులు

నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలుచేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని,ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076,నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు.

**యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక**

వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఆదిలాబాద్ , జగిత్యాల , నిజామాబాద్ వనపర్తి మంచిర్యాల, గద్వాల మొత్తం 11 జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఆశించిన స్థాయిలో లేదని మంత్రి గారు అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు.ఎల్. ఆర్ .ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ బెంషాలం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లి అమరులకు ఘన నివాళులు

**"ఆపరేషన్ కగార్" ను వెంటనే ఆపివేయాలి**



**పెద్దపెల్లి జిల్లా** భూమి, భుక్తి, విముక్తి కోసం రైతు కూలీలు అడవిని నమ్ముకొని బ్రతుకుతూ, హక్కుల కోసం పోరాడి, రాజ్యహింసకు బలైన ఇంద్రవెల్లి అమరులకు ప్రజాసంఘాలు ఘన నివాళులు అర్పించారు. ఆపరేషన్ కగారును వెంటనే ఆపాలని అన్నారు. ఆదివాసులను అంతమొందించి, అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు చేపట్టిన ఆపరేషన్ వెంటనే ఆపివేయాలి అని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయ కాలనీలో గల స్నేహసాహితీ గ్రంథాలయంలో ఇంద్రవెల్లి అమరుల 44వ వర్ధంతి సభను నిర్వహించారు. ముందుగా అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట రాజన్న మాట్లాడుతూ.... ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో 1981లో జరిగిన మారణ హోమం, ఆ చీకటి రోజుకు నేటికీ 44 ఏళ్లు గడిచిందని, అమరుల కుటుంబాలను గుర్తించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల కొమురం భీం, రామ్ జీ గోండ్ స్ఫూర్తితోనే పోరాడారని గుర్తు చేశారు. జాతి కోసం పోరాడి, అమరులైన వారికి నివాళులర్పించి చేతులు దులుపుకోకుండా, ఆ కుటుంబాలకు పూర్తి న్యాయం చేసినప్పుడే నిజమైన నివాళులు అని అన్నారు. అడవులను కాపాడుతూ, మానవులకు ఆక్సిజన్ అందిస్తున్న అడవులనే నమ్ముకొని, బ్రతుకుతున్న ఆదివాసులను భారత ప్రభుత్వం ఊచకోత కోస్తుందని అన్నారు. మధ్య భారత్, చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని ఖనిజ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం మొదలు పెట్టిందే ఆపరేషన్ కగార్ అని అన్నారు. నాడు కాంగ్రెస్ మొదలుపెడితే, నేడు బిజెపి అంతం చేస్తోంది అని అన్నారు. ఇది స్వతంత్ర భారత మని గుర్తు లేనట్టు, ఆఖరి యుద్ధం అంతముందిస్తామని ప్రకటించడం, రాజ్యాంగంలో 5%ష్ట్ర, 6ష్ట్ర% షెడ్యూల్ ను లెక్కచేయకుండా ధిక్కరిస్తూ, రోజుకు ఇంత మందిని చంపుతూ ఇన్ని తలలు తీసినవమని ప్రభుత్వం గొప్పగా చెప్పుకోవడం రాజ్యాంగ అధికరణ కాదా...? అని ప్రశ్నించారు. అడవులను నమ్ముకొని బ్రతుకుతున్న ఆదివాసుల ఊచకోత కోసం చేపట్టిన "ఆపరేషన్ కగార్" ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ మారణహెూమంను న్యాయ నిపుణులు, మేధావులు, ప్రజా సంఘాలు తక్షణమే ఖండించి, కాల్పుల విరమణ అమలయ్యేలా, శాంతి చర్చలు జరిగేలా, శాంతియుత పోరాటం చేయవలసిన అవసరంఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాశిపేట లక్ష్మీనారాయణ, పుట్ట రాజన్న, కే.శ్రీనివాస్, భాస్కర్, రమేష్, బాలరాజ్, రవి, చారి, తదితరులు పాల్గొన్నారు.



# యూపీఎస్సీ 2024 ఫలితాల్లో KPs 21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ

## విద్యార్థులకు ర్యాంకుల పంట




**హైదరాబాద్ :హైదరాబాద్ మరియు ఢిల్లీ లోని 21%ర్% సెంచరీ %xయిూ% అకాడమీ నుండి 20 మంది విద్యార్థులు %ఖ్రూజ% సివిల్ సర్వీసెస్ పరీక్ష - 2024లో ర్యాంకులు సాధించారు. ఈ పరీక్షలో దేశం నలుమూలల నుండి లక్షల మంది పాల్గొన్నారు. వారిలో మా విద్యార్థులు ఉన్నత ర్యాంకులు సాధించటం చాలా గర్వకారణం అని %ఖ్రూం% అకాడమీ చైర్మన్ శ్రీ పి కృష్ణ ప్రదీప్ అన్నారు.**

టాప్ ర్యాంకర్లలో కొంతమంది:

లఅమన్ తివారి %-% ర్యాంక్ 74

లపుల్కిత్ బన్సల్ %-% ర్యాంక్ 155

ఆశిష్ రఘువంషి %-% ర్యాంక్ 202

రిశికా %-% ర్యాంక్ 217

హేమంత్ శంకర్ %-% ర్యాంక్ 223

సాయి రోహన్ %-% ర్యాంక్ 892

ఈ సందర్భంగా శ్రీ పి. కృష్ణప్రదీప్ గారు, అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ: "మా విద్యార్థుల విజయం ఎంతో గర్వకారణం. వారంతా కష్టపడి చదివి ర్యాంకులు సాధించారు. మా అకాడమీ వారి లక్ష్యాలను చేరుకునేందుకు అవసరమైన మార్గ నిర్దేశం అణువణువునా అందించారు , ఇదే మా విజయ రహస్యం," అని చెప్పారు. డైరెక్టర్ డా. భవానీ శంకర్ గారు కూడా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ మరియు ఢిల్లీలో ఉన్న మా అకాడమీలు ఎంతో మంది అభ్యర్థులకు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తుంది అన్నారు.

# పట్టణ విద్యార్థికి రాష్ట్ర స్థాయి మూడవ స్థానం

**ఏప్రిల్ 22, ఫరూక్నగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో షాద్ నగర్ పట్టణ కేంద్రానికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు ఏమని వెంకటేశ్వర్లు కుమారుడు ఏమని హర్షవర్ధన్ ఎంపీసీ గ్రూప్ లో 470 కి గాను 466 మార్కులు, రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించారని ,అతను చదువుతున్న శ్రీ ఆకాష్ జూనియర్ కళాశాల , చంపపేట రసాయన శాస్త్ర అధ్యాపకులు కాసం కార్తీక్ తెలిపారు. రాష్ట్ర స్థాయి మార్కులు సాధించటం పట్ల కళాశాల ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి , అధ్యాపకులు రంగారెడ్డి , మండల నాయకులు, గ్రామ ప్రజలు అభినందించారు.



# ఇంటర్ పరీక్షలలో రెసోనెన్స్ అత్యుత్తమ ఫలితాలు

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో 'రెసోనెన్స్' సత్తా చాటింది. జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో అత్యధిక మార్కులు సాధించి టాప్ ఫైవ్లో 119 మంది, టాప్ టెన్లో 507 మంది విద్యార్థులు నిలిచారు. ఈ ఫలితాలలో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులను రెసోనెన్స్ డైరెక్టర్ పూర్ణచంద్ర రావు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు.ఇది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమన్నారు.ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఈ ఏడాది అన్ని స్ట్రీముల్లో అద్భుతమైన ఫలితాలు సాధించారన్నారు.రెసోనెన్స్ దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన ప్రీమియర్ ఇనిస్టిట్యూట్ గా పేరు పొందిందన్నారు.ఐఐటీ, నీట్ ఎన్ఐటీ వంటి ఇంజినీరింగ్, మెడికల్ ప్రవేశ పరీక్షలలో అగ్రశ్రేణి ర్యాంకులను సాధించే విద్యార్థులను తయారు చేస్తుందన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు యేలకంటి వైశాలి (2559128100), బొల్లు శ్రీనిధి (2559129925), గూడే శ్రీనివాస కార్తికేయ (2560132589), ఎం సాయి శివాని (2559125774), పొలంపల్లి రక్ష మహి (2559253622), పోతన లలిత (2558277830). మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాలు అత్యధిక మార్కులు %- 468/470




% రాష్ట్రంలో టాప్ ఫైవ్లో నిలిచిన విద్యార్థులు 93 మంది,రెండో సంవత్సరం బైపీసీ ఫలితాలు అత్యధిక మార్కులు 993/1000 రాష్ట్రంలో టాప్ ఫైవ్లో నిలిచిన విద్యార్థులు ఒకరు రాష్ట్రంలో టాప్ టెన్లో నిలిచిన విద్యార్థులు 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతుల కష్ట ఫలితమే భూభారతి.... డాక్టర్ పి. సంజీవరెడ్డి..

### సత్వర పరిష్కారం కొరకు భూభారతి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**కల్హేర్. 22. ఏప్రిల్. టప్రజా జ్యోతి:ఎ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మండల కేంద్రం కల్హేర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ రైతుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని కలెక్టర్ గారు అన్నారు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు రైతు సమస్యలను వెంటనే పరిష్కారమవుతాయని.. సాదా బైనామా వారసత్వ హక్కులు సర్వే నంబర్ల దిద్దుబాటు. పార్ట్ 2 లో ఉన్న భూములపై పర్యవేక్షించి హక్కుదారులకు అందించడమే భూభారతి యొక్క లక్ష్యమని కలెక్టర్ వల్లూరి క్రాంతి వివరించారు.. ప్రతి చిన్న సమస్య గాని పెద్ద సమస్య గాని భూమికి సంబంధించినటువంటి వాటి పరిష్కారానికి దగ్గరలోని తహసిల్దార్ సంప్రదించి సమస్య పరిష్కారం గురించి తెలుసుకోవాలని ఆమె తెలియజేశారు.దనారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ సభను ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం జియో మ్యాప్ కోడ్లతో పక్కగా హద్దులు. హక్కులు సరిహద్దు వివాదాలు లేకుండా నివారించడానికి పకడ్బందీగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందని తెలిపారు. మన రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెచ్చి తెచ్చినటువంటి మహా గొప్ప సంస్కరణ తో కూడిన భూభారతి చట్టమని కొనియాడారు. నిర్ణీత గడువులోగా న్యూట్రిషన్ దరఖాస్తులను పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ధరణిలో ఉత్పన్నమైన సమస్యలను




రూపుమాపడానికి తెచ్చిన కొత్త చట్టం భూభారతి అని తెలిపారు రైతులు తమ సమస్యలకు మండల తాసిల్దార్ ఆఫీస్ కార్యాలయంలో నీ వృత్తి చేసుకోగలరని వారి యొక్క సహాయ సహకారాలు అందిపించుకోగలరని తెలిపారు... భూభారతి అవగాహన సదస్సులో డిప్యూటీ కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్.. వ్యవసాయ అధికారులు శివప్రసాద్. నారాయణఖేడ్ డివిజన్ అధికారి నూతన్... వెంకటేశం. క్షేత్ర సహాయ సిబ్బంది. .కల్హే ర్ మండల తాసిల్దార్ కె శివ శ్రీనివాస్.... రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లేశం మరియు సిబ్బంది... ఎంపీడీవో రమేష్ బాబు. ..... కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి... మరియు నగేష్ షెట్కర్... మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూరుగుల పోచయ్య.. దళిత నాయకుడు గైని దేవిదాస్... భాస్కర్ సేట్. ఈ యువజన నాయకుడు ఎర్ర రవి.. జితేందర్ రెడ్డి రవీందర్ రెడ్డి.ముద్యాల వీర్ శెట్టి.. మండల మైనార్టీ నాయకుడు సయ్యద్ ఫహీం... అబ్దుల్ షబ్బీర్... రైతులు రైతు సోదరీమణులు అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు సభకు వచ్చిన వక్తలు. ప్రముఖ సీనియర్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# వివేకానంద కళాశాల విద్యార్థుల విజయ ఢంకా

**చేవెళ్ల ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ డంక మోగించారు.ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ కేతనం ఎగరవేశారని కళాశాల ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని సాధారణ విద్యార్థులను సైతం ప్రైవేట్ కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా రాష్ట్ర స్థాయిల్లో మంచి ఫలితాలను తీసుకురావడానికి కృషి చేశామన్నారు. ద్వితీయ సంవత్సరం వివిధ విభాగాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన మా విద్యార్థులు బైపీసీ ద్వితీయ సంవత్సరంలో కె.హాసిని 995/1000, జె. ఆకాశ్ 914/1000, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో టి. ప్రిన్సి 981/1000, కె. ప్రశాంత్ కుమార్ 975/1000, జె శివాని 971/1000, సిఇసి ద్వితీయ సంవత్సరంలో కె. ప్రణయ వర్షిక 923/1000 మార్కులు సాధించారు అలాగే ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో కె.నవనీత 461/470, టి సాయి మనోజ్ఞ 460/470, బైపీసీలో స్ఫూర్తి 430/440, అంజలి 422/440 ఎస్. శ్రీవాణి 418/440, వి మహేష్ 417/440 సిఇసిలో నజ్రా సుల్తానా 487/500,ఇ.అరుణ్ 443/500, ఎంఈసిలో వి. సింధు ప్రియ 428/500 మార్కులు సాధించారు.అనంతరం మంచి ప్రతిభను కనబర్చిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.



## రాష్ట్రస్థాయిలో రెండు ప్రథమ ర్యాంకులు సాధించిన భాగ్యరథి విద్యార్థులు.

చింతల్ లోని భాగ్యరథి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. సీనియర్ బైపీసీ గ్రూపులో అఫ్షన్ జబీన్ 996/1000 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఎంపీసీ గ్రూప్ ఎల్.రవీన 990/1000 మార్కులతో మరియు సిఇసి గ్రూపులో షాహిమా 983/1000 మార్కులు ఎం ఇ సి గ్రూపులో బి.నందిని983/1000 మార్కులు సాధించారు..అలాగే జూనియర్ ఎం ఈ సి గ్రూపు విద్యార్థి సానియా బేగం495/500 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది.బైపిసి గ్రూప్ విద్యార్థి ఎండి.అవేజ్435/440 మార్కులు, ఎంపీసీ గ్రూపు విద్యార్థి ఎల్ .అంజలి 463/470 మార్కులు , సి ఈ సి గ్రూపు విద్యార్థి ఎస్.అనుష 480/500 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన మా విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం ఎటువంటి ట్యూషన్ ఫీజు లేదన్నారు.అలాగే తక్కువ ఫీజులతో అత్యున్నత ఫలితాలు సాధిస్తున్నామని ఈ సంవత్సరం రెండు రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులు సాధించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సిహెచ్.గోవిందరెడ్డి ,కె.రామకృష్ణ ,జి.రమేష్ బాబు, నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

### ప్రగతి నగర్ అంబర్ చెరువులో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు కొరకు మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రగతి నగర్ ప్రజల విన్నపం మేరకు అంబర్ చెరువు కలుషితం కాకుండా నూతన డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి వినతిపత్రంఅందజేశారు..అనంతరం మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతిపత్రాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు.. ఈ సమావేశంలో ప్రగతి నగర్ మాజీ కార్పొరేటర్ ఇంద్రాజిత్ రెడ్డి,నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు..

# పీపుల్స్ న్యూస్ ఆధ్వర్యంలో పిట్ల శంకర్ కు సన్మానం.

**శుభాకాంక్షలు తెలియజేసిన పీపుల్స్ న్యూస్ అధినేత.**



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి) ::** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (%టిడబ్ల్యూజెఎఫ్%) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడుగా పిట్ల శంకర్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా పీపుల్స్ న్యూస్ తెలుగు దినపత్రిక ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ కే శ్రావణ్ కుమార్ గాజులరామారంలోని పత్రిక కార్యాలయంలో కుత్బుల్లాపూర్ (టి డబ్ల్యు జె ఎఫ్) కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు పిట్ల శంకర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వాల్సినటువంటి బెనిఫిట్స్ పై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఇదిలా ఉండగా అధ్యక్షుడు పిట్ల శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు.

# పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- ఘనంగా ఇంద్రారెడ్డి 25 వ వర్ధంతి వేడుకలు
- ఘన నివాళు అర్పించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** మాజీ హోంమంత్రి కీర్తిశేషులు పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఆశయ సాధన కృషి చేద్దామని మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్లోళ్ల ఇంద్రారెడ్డి 25 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల, ఇంద్ర రెడ్డి నగర్, చిట్టెం పల్లి గేట్, కౌకుంట్ల గ్రామంలోని ఇంద్రారెడ్డి సమాధి వద్ద పట్లోళ్ల సబిత ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులు,కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, ఇంద్రారెడ్డి అభిమానులు ఆయన విగ్రహాలకు సమాధి వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఇంద్రారెడ్డి అందరికి దూరమై 25 సంవత్సరాలు అవుతున్న ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. చేవెళ్ల అంటేనే గుర్తొచ్చేది పట్లోళ్ల ఇంద్రారెడ్డి పేరు అని చేవెళ్ల ప్రాంతానికి ఆయన చేసిన మంచి ప్రజలతో అయినా పెనవేసుకున్న బంధాలు ఇప్పటికీ చిరస్మరణీయమన్నారు. 25 సంవత్సరాలుగా మా కుటుంబానికి వెన్నంటే ఉన్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన అశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన అభిమానులకు ఎంబిఆర్ కన్వెన్షన్ హాల్లో భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేశమొల్ల ఆంజనేయులు, కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ, కొంపల్లి అనంత్ రెడ్డి, షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, మంగలి యాదగిరి, ప్రధాన కార్యదర్శి సామ నరేందర్ రెడ్డి, గుడిపల్లి శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు అంజన్ గౌడ్, నరహరి రెడ్డి, మల్ రెడ్డి, గోపాలకృష్ణ, వెంకటయ్య, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, నాగేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి, బక్కారెడ్డి మాణిక్య రెడ్డి, వెంకటేష్ గుప్తా, నత్తి కృష్ణారెడ్డి, కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి నర్సింలు, మహేందర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ వెంకటేష్, నరేందర్ గౌడ్, శివకుమార్, రవీందర్, దండు సత్యం, శ్రీనివాస్ రెడ్డి, పొట్ట దయాకర్, శేరి రాజు, పాండు, రాజ్ కుమార్, ఎల్లన్న, కుమార్, మంగలి వెంకటేష్, పాండు గౌడ్, నవీన్, శాంతి కుమార్, రవీందర్ రెడ్డి, మహేందర్, ఉదయ్, అంజి, విజయ్, మాజీ ఉపసర్పంచ్ ఇనాయత్, రవి, ప్రవీణ్, ఇంద్రారెడ్డి అభిమానులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**చేవెళ్ల ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఎమ్మెల్యే సహకారంతో మల్కాపూర్ వార్డును అభివృద్ధి చేసుకుంటామని మల్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శేరి శివారెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపూర్ వార్డులో ఎస్సీ కాలనీలో ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ మాజీ సర్పంచ్ శేరి శివారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపూర్ వార్డును అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కాలే యాదయ్య దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామంలోని ప్రతి కాలనీలో అండర్ డ్రైనేజ్, సిసి రోడ్డు పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జాఫర్, ఇక్రం, షరీఫ్, పురుషోత్తం, వీరేశం, హన్మంతు, గండు సుదర్శన్, గండు నాగేష్, గండు అర్జున్, శాంతి కుమార్, గండు వెంకటేష్, గండు ప్రవీణ్, గండు అశోక్, రవికుమార్, మజర్, కుమార్, మల్లేష్, యాదగిరి, శివ, ప్రవీణ్, రాములు, నాయకులు, మల్కాపూర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.





## మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ

పోషకాహార ప్రాధాన్యాన్నీ ప్రజా శ్రేయస్సునూ చాటేలా ఏప్రిల్ 8 నుంచి 25 వరకు ఉత్సాహంగా నిర్వహించిన పోషణ్ పఖ్వాడా- 2025 నగరాల నుంచి పల్లెల వరకు దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చింది. మాతా శిశు పోషణ, లబ్ధిదారులకు డిజిటల్‌గా సదుపాయాలను అందుబాటులోకి తేవడం, బాల్యంలో ఊబకాయాన్ని ఎదుర్కోవడంపై ఈ ఏడో ఎడిషన్‌లో ప్రధానంగా దృష్టి సారించారు. అంగన్ వాడీ కేంద్రాల నుంచి పాఠశాలల వరకు, ప్రభుత్వం నుంచి క్షేత్రస్థాయి వరకూ సమష్టి కార్యాచరణతో ఈ ఏడాది పఖ్వాడాను నిర్వహించారు. ఇది సాంకేతికత, సృజనాత్మకత, సంరక్షణ ద్వారా ముందుకు తీసుకెళ్లే జాతీయ కార్యక్రమంగా పోషకాహారాన్ని నిలిపింది. పోషణ్ పఖ్వాడా 2025కు జీవం పోసేలా దేశవ్యాప్తంగా నిర్వహించిన ఉత్సాహభరితమైన కార్యకలాపాలను చిత్రాల రూపంలో వీక్షిద్దాం.

**పుడమి తల్లి కన్నతల్లి కంటే గొప్పది. కన్నతల్లి ఒకరిని పెంచుతుంది. పుడమి తల్లి అన్ని జీవరాశులను పోషిస్తుంది. కాబట్టి ఈ తల్లిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత.**

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ , చిత్తారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు 75 ప్రపంచ భూమి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిటిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ఫౌండర్ మరియు ఛైర్మన్ శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు.పుడమి తల్లి కన్నతల్లి కంటే గొప్పదని, కాబట్టి ఇప్పుడు ఈ తల్లిని అనునిత్యం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని చిన్నారులకు భూమి యొక్క విశిష్టతను గుర్చి వివరించారు. ఈ సంవత్సరం యొక్క థీమ్, మన శక్తి -మన గ్రహం అని విద్యార్థులకు బోధించారు. భూమిని కాపాడుకుంటే భూమి మనల్ని కాపాడుతుందని విద్యార్థులకు విశదీకరించారు.

## విద్యార్థుల పట్ల దాతృత్వం చాటుకున్న పాండాల కృష్ణ

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** అబ్దుల్లా పూర్ మెట్టు గ్రామానికి చెందిన అతని పేరు పాండాల కృష్ణ, టెంట్ హౌస్ నిర్వాహకుడు. అయితే నేమి అతడు తన గ్రామానికి చెందిన విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత విద్య అభ్యసించి తన గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆశించాడు. ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసించే విద్యార్థులు నిరుపేద కుటుంబానికి చెందిన వారే ఎక్కువగా ఉంటారని, వారికి తన వంతు ఉడతా భక్తిగా ఏదైనా సహాయం చేయాలని నిర్ణయించుకున్నాడు. సోమవారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం మజీద్ పూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బడి పండుగ కార్యక్రమానికి అవసరమైన కుర్చీలు ఇతర టెంటు సామాగ్రి తో సహా కనీసం ట్రాన్స్ పోర్టు చార్జీలు కూడా తీసుకోకుండా కావలసిన టెంట్ హౌస్ సామాగ్రి మొత్తం సమకూర్చాడు. ఇదే విషయాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో పాండాల కృష్ణను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. టెంట్ హౌస్ నిర్వాహకుడు పాండాల కృష్ణ ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.

# జాతీయ రహదారిపై అక్రమ నిర్మాణం

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న తమకేమీ పట్టనట్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరములో ఉన్న అక్రమ నిర్మాణాలను పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ముంబై జాతీయ రహదారి పక్కనే పాత భవనం పై రెండు అంతస్తుల నిర్మాణం నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు క్రింది స్థాయి ఉద్యోగులు ముడుపులకు అలవాటు పడి అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.అట్టి అక్రమ నిర్మాణం పై పత్రికలలో వార్తలు వచ్చిన ప్రజావాణిలో ఫిర్యాదు అందిన స్వయంగా ఫిర్యాదులు చేసిన అట్టి నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని అక్కడి ప్రజలు అంటున్నారు.చందానగర్ డివిజన్ పరిధిలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న కొంతమంది మధ్యవర్తులు అంతా మేమే చూసుకుంటాం నీ బిల్డింగ్ పై ఈగ కూడా వాల్నివ్వం అని చెప్పి యజమానుల దగ్గర లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారు.అక్రమ నిర్మాణదారు లకు మధ్యవర్తులకు టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.అదేవిధంగా మౌలిక వసతులు కల్పించకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థ మంచినీటి సౌకర్యం అవి ఏవి కల్పించకుండా అక్రమ నిర్మాణాలను




ప్రోత్సహిస్తే రాబోయే కాలంలో మనుషులు నడవడానికి రోడ్లు సరిపోవు తాగడానికి నీరు ఉండదు డ్రైనేజ్ వ్యవస్థ ఇప్పటికే ఎక్కడికక్కడ పొంగి రోడ్లపై ప్రవహిస్తున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే చాలా చోట్ల బోర్లు ఎండిపోయి ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. చందానగర్ సర్కిల్లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు.ఈ అక్రమ నిర్మాణాల వల్ల భారీగా ప్రభుత్వాదాయానికి గండి పడుతుందని జిహెచ్ఎంసి ఆదాయం తగ్గుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,ఏసిపి,టిపిఎస్ టౌన్ ప్లానింగ్ అధికారులు అందరూ అక్రమ నిర్మాణాలను పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** మంగళవారం ఇంటర్ ఫలితాల్లో ఎస్ ఆర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు సత్తా చాటారు.అద్భుతమైన ఫలితాలతో నెంబర్ 1 స్థానంలో నిలిచారు.ఎంపీసీ లో ఫస్ట్ ఇయర్ లో 470 మార్కులకు గాను 468 మార్కులను ఆరుగురు విద్యార్థులు సాధించారు.468 మార్కులతో లక్ష్మి ప్రసాద్, పి అశ్రిత, రక్షిత, శృతి, సహస్ర, స్నిగ్ధతో పలువురు సాధించారు. బైపీసీలో 440 మార్కులకు గాను 438 మార్కులతో శ్రీనిత, 437 మార్కులతో మధురిమా సత్తా చాటారు. ఎం ఈ సి లో 500కు గాను 496 మార్కులతో వికాస్ కుమార్, సిఇసి లో 500కు 491 మార్కులతో రాశి కుమారి అగ్రస్థానంలో నిలిచారు. ఇంటర్ సెకండ్ ఇయర్ లో బైపీసీలో 1000 మార్కులకు గాను 994 మార్కులతో ఏ వైశాలి, ఎంపీసీ లో 1000 మార్కులకు గాను 993 మార్కులతో హర్షిని, ప్రజ్వలిత రెడ్డి, పి. మృదుల మొదటి స్థానం లో నిలిచారు. ఎం ఇ సి లో 1000 మార్కులకు గాను 983 మర్క్స్ తో మనీషా సిర్వి, సి ఈ సి లో 1000 మార్కులకు గాను 981తో తబస్సుబు మొదటి స్థానం ను సాధించారు. పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక, విద్యార్థుల నిర్విరామ కృషి,



తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల ప్రోత్సాహమువలన ఈ ఫలితాలు సాధ్యం అయ్యాయి అని ఎస్సా ర్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల ప్రతినిధులు తెలిపారు.ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తి గత శ్రద్ధ మరియు చక్కని ప్రణాళిక వలన ఈ ఫలితాలు కేవలం కొంత మంది విద్యార్థులకు పరిమితం కాలేదన్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్ ఏ సంతోష్ రెడ్డి, డి జి ఎం బీ భగవాన్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కే శ్రీనివాస్, జోనల్ ఇంచార్జి నరేష్ చౌదరి, డీన్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి,బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## రైతుల సమస్యలకు పరిష్కార మార్గం నూతన భూభారతి చట్టం

**కల్హేర్. 22. ఏప్రిల్.ట ప్రజా జ్యోతి బి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హే ర్ లో మంగళవారం రోజు భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది . ఈ సదస్సుకు హాజరైన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూ. గత ప్రభుత్వం తెచ్చినటువంటి ధరణి రైతులకు పదుల సంఖ్యలో సమస్యలను కలగజేసిందని తెలిపారు అట్టి సమస్యలకు పరిష్కార రూపమే మన రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి తెచ్చిన నూతన చట్టం భూభారతి అని తెలిపారు సకాలంలో సరియైన సమయంలో సమయాన్ని వృధా కాకుండా భూములను కాపాడే ఆయుధమే భూభారతి చట్టమని తెలిపారు. గతంలో పేరు తప్పిబడడం. నంబరు నమోదు కాకపోవడం ఇతరుల సర్వే నంబర్ రావడం మారుపేరులో దోషము ఉండడం ఆధార కార్డు నమోదు కాకపోవడం పట్టా భూమికి ప్రభుత్వ భూమికి రావడం వంటి సమస్యలు తలతికినాయి వాటి పరిష్కారానికి కేవలం జిల్లా కలెక్టర్ అధికారం ఉండడం వలన సమస్యలు పరిష్కారం కాలేదు అని తెలిపారు. సత్వర న్యాయం సత్వర పరిష్కారం కొరకు. రైతుల సమస్యలను అతి తొందరలో పరిష్కరించే చట్టమే భూభారతి అని తెలిపారు ఇట్టి సదస్సులో జిల్లా



అధికారులు లు వ్యవసాయ అధికారులు శివ ప్రసాద్. ఏ. నూతన్ . కల్హేర్ తహసిల్దార్ కే శివ శ్రీనివాస్.. డిప్యూటీ తాసిల్దార్ ఆర్ ఐ మల్లేశం సిబ్బంది.. ఎంపీడీవో రమేష్ బాబు. కల్హేర్ స్థానిక పోలీస్ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి . ఎన్నం నరసింహారెడ్డి.. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బురుగుల పోచయ్య.. దళిత యువ నాయకుడు గాని దేవదాస్. బండారి సాయిలు.. మాసంపల్లి భాస్కర్ సెట్. ఎర్ర రవి. కాంగ్రెస్ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు



# టియుడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

ఏప్రిల్ 22, ఫరూక్నగర్ ప్రజా జ్యోతి (ప్రతినిధి): నా: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ని ఈ రోజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాఫిషియల్ జర్నలిస్ట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడుపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని వారు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీలో అధ్యక్షుడిగా నర్సింహ (ఎన్టీవీ), ఉపాధ్యక్షులుగా సలీం, శ్రీనివాస్, శివ, ప్రధాన కార్యదర్శి గా ఫయాజ్, సంయుక్త కార్యదర్శి గా విష్ణు, రాజు, సాబెర్, కోశాధికారి గా రజ్జాక్ ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ని టీయూడబ్ల్యూజే (ఐజేయు) సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ని ఈ రోజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాఫిషియల్ జర్నలిస్ట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడుపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని వారు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీలో అధ్యక్షుడిగా నర్సింహ (ఎన్టీవీ), ఉపాధ్యక్షులుగా సలీం, శ్రీనివాస్, శివ, ప్రధాన కార్యదర్శి గా ఫయాజ్, సంయుక్త కార్యదర్శి గా విష్ణు, రాజు, సాబెర్, కోశాధికారి గా రజ్జాక్ ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ని టీయూడబ్ల్యూజే (ఐజేయు) సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ని ఈ రోజు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాఫిషియల్ జర్నలిస్ట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడుపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని వారు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీలో అధ్యక్షుడిగా నర్సింహ (ఎన్టీవీ), ఉపాధ్యక్షులుగా సలీం, శ్రీనివాస్, శివ, ప్రధాన కార్యదర్శి గా ఫయాజ్, సంయుక్త కార్యదర్శి గా విష్ణు, రాజు, సాబెర్, కోశాధికారి గా రజ్జాక్ ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ని టీయూడబ్ల్యూజే (ఐజేయు) సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వానికి పేదల కన్నా.. బడా బాబులే మిన్న

**నందిగామ, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):** ప్రధాని మోడీ అమిత్ షా లకు బడుగు బలహీన పేద వర్గాల ప్రయోజనాల కన్నా బడా బాబుల ప్రయోజనాలు మిన్న అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండలం కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మండల ఇన్చార్జి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, పార్లమెంట్ నాయకులు పురుషోత్తం రెడ్డి, మైనార్టీ నేత ఇబ్రహీం, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూర్ బస్వం పాల్గొని కొందుర్గు మండల కేంద్రంలో ర్యాలీ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజలను కలుసుకొని ఎమ్మెల్యే శంకర్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ% మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి పేదల కన్నా.. బడా బాబులే మిన్న

**నందిగామ, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):** ప్రధాని మోడీ అమిత్ షా లకు బడుగు బలహీన పేద వర్గాల ప్రయోజనాల కన్నా బడా బాబుల ప్రయోజనాలు మిన్న అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండలం కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మండల ఇన్చార్జి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, పార్లమెంట్ నాయకులు పురుషోత్తం రెడ్డి, మైనార్టీ నేత ఇబ్రహీం, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూర్ బస్వం పాల్గొని కొందుర్గు మండల కేంద్రంలో ర్యాలీ పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజలను కలుసుకొని ఎమ్మెల్యే శంకర్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ% మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను, సన్న బియ్యం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, గ్యాస్ పై సబ్సిడీ, సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్యశ్రీ ఇస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలను ప్రజలకు దశలవారీగా ఒక్కొక్కటి హామీలు నెరవేరుస్తూ వస్తున్నామని ఆయా కార్యక్రమాల్లో చెప్పారు.

# సత్తా చాటిన శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు

**చేవెళ్ల ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** ఇంటర్ ఫలితాలలో చేవెళ్లలోని శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. మంగళవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఉన్న కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఫలితాలలో ప్రథమ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు కిరణ్ గౌడ్ 467/470, ఎంపీసీ ప్రథమ సంవత్సర స్టేట్ సెకండ్ టాపర్, బైపిసి జి.మనితేజ్ గౌడ్ 427/440, సిఇసి కె.సంజన 467/500, ఎంపీసీ ద్వితీయ సంవత్సరం టి సంజన 993/1000, సయ్యద్ షిమా 978/1000, సిఇసి ప్రియాంక కుమారి 979/1000, బైపీసీ జి అక్షయ 991/1000, హెచ్ ఇ సి ప్రశాంత్ 905/1000 ఉత్తమ ఫలితాలు సాధించారు. కార్పొరేట్ స్థాయి కళాశాలలకు శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు తక్కువ ఏం కాదని విద్యార్థులు మరోసారి నిరూపించారన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులకు వారిని ప్రోత్సహించిన




తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ శేఖర్, డైరెక్టర్స్ శ్రీరామ రఘు, మనోహర్ రెడ్డి, శ్రీకాంత్ విద్యార్థులను అభినందించారు. .




# పిల్లలకు ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ నేర్పియడం అభినందనీయం

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** వేసవికాలంలో పిల్లలకు ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ నేర్పియడం అభినందనీయమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధి భగత్ సింగ్ పార్క్ లో తెలంగాణ రాష్ట్ర మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారిచే పిల్లలకు ఉచితంగా నిర్వహిస్తున సమ్మర్ క్యాంప్ లో బాగంగా మంగళవారం నుండి ప్రతి రోజు ఉదయం 6 గం కి ఉచిత మార్షల్ ఆర్ట్స్ కరాటె నేర్పించటం జరుగుతున్నదని ఈ క్యాంప్ ను స్థానిక కార్పరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుటకు పిల్లలు తపనిసరిగా కరాటే శిక్షణ తీసుకొని క్రమం తప్పకుండా హాజరు అవాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలకు క్రమశిక్షణ చదువు తో పాటు మార్షల్ ఆర్ట్స్ అనేవి చాలముఖ్యమైనవి అని పిల్లలందరిని ఆయన ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పిల్లలకు సమయం తీసుకొని ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్నందున కోచ్ దుర్గారావు ని కార్పొరేటర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, బిక్షపతి, బాగయ్య, సురేందర్, ప్రవీణ్, శేఖర్ గట్ల తదితర్నులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి: సిపిఐ రామకృష్ణ

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. ప్రేమ్ నగర్ శాఖ మహాసభ. ఈరోజు. బి నారాయణ అధ్యక్షతన. జరిగింది. మహాసభకు ముఖ్య అతిథులుగా. సిపిఐ రామకృష్ణ. శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి. ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు కే సుధాకర్ పాల్గొన్నారు.సిపిఐ రామకృష్ణ మాట్లాడుతూ... ప్రభుత్వాలు ఎన్ని వచ్చి మారిన. పేదలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం. డబల్ బెడ్ రూమ్ లు ఇస్తామని గొప్పలు చెప్పినారు. పది సంవత్సరాల పాలనలో ఒక డబల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదు ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న. ఈ ప్రభుత్వం. డబల్ బెడ్ రూమ్లు ఇవ్వడంలో ఆలస్యం చేస్తా ఉన్నారు. ప్రేమ్ నగర్ లో నివాసముంటున్న. ఇల్లు లేని నిరుపేదలకు. వెంటనే డబల్ బెడ్ రూమ్ సాంక్షన్ చేయాలని. సిపిఐ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ మహాసభలో. కే సుధాకర్. శ్రీరామస్వామి. ఎస్ కొండలయ్య వెంకటేష్. క్రాంతి. వెంకటేష్. సాయి తేజ. ధర్నా సల్మాన్. రఘు తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనే చెరువులు, కుంటలను అభివృద్ధి చేసిన ఘనత మాదే

**కూకట్ పల్లి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చెరువుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే కొన్ని చెరువులను అభివృద్ధి చేశామని కూకట్ పల్లి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి 9 చెరువులు రెండు కుంటలు కాజ కుంట, హౌసింగ్ బోర్డు సంబంధించిన కుంటలను అభివృద్ధి చేయాలని అందులో ఐడీఎల్ చెరువు, బోయిన చెరువును, ములకత్వ చెరువు, నల్ల చెరువులో కొంత భాగం సుందరీకరణం చేశామని వాటిపై కోర్టులో కేసులు ఉండటం వలన పూర్తిగా అభివృద్ధి జరగలేదని దానిపై కమిషనర్ న్యాయస్థానం ద్వారా వివరాలను సేకరించి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను సుందరీకరణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి భూయజమానులు కావచ్చు, కొనుగోలు చేసిన వారు కావచ్చు ఎవరైనా వారికి టీడీపీ నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. భూ యజమానులకు టిడిఆర్ ఇచ్చే సమయంలో వారి దగ్గర కొనుగోలుదారులు ఎవరో అమ్మిన వారెవరో నిజా నిజాలు తెలుసుకొని వారికి టిడిఆర్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని చెరువులను అభివృద్ధి చేసే సమయంలో నల్లచెరువు ఐడియల్ చెరువు లాంటి వాటికి నాల డైవర్షన్ ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు ఆలస్యం జరుగకుండా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే హైడ్రా కమిషనర్ రంగనాథుని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి చేసే సమయంలో పార్టీలకు అతీతంగా ఎవరైనా కబ్జాలకు పాల్పడినా వారిపైన చర్యలు



తీసుకోవాలి తప్ప అభివృద్ధిలో మాత్రం ఎక్కడ జాప్యం జరగకుండా పనులు చేయాలన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన అనంతరం హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూ యజమానులకు కొనుగోలుదారుల వివరాలను సేకరించి టిడిఆర్ ఇప్పించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అదేవిధంగా అమృత నగర్ తాండవాసులు వర్షాలు వస్తే మునిగిపోయి డ్రైనేజ్ నీరు ఇండ్లలోకి వచ్చే ప్రాంతంలో ఉన్నటువంటి తాండావాసులకు ఇప్పటికే 70 మంది కుటుంబాలకు గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించమని పెండింగ్ లో ఉన్నటువంటి 60 మంది నిరుపేదలకు కైతలాపూర్ లోని డబల్ బెడ్ రూములు ఇప్పించి నిరుపేదల కుటుంబాల ఆరోగ్యలను కాపాడే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కోరారు.

# సెయింట్ పీటర్స్ హై స్కూల్ లో ఘనంగా వరల్డ్ ఎర్త్ డే ..






**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ . 22 .(ప్రజా జ్యోతి ):** వరల్డ్ ఎర్త్ డే ను పురస్కరించుకుని బోయినపల్లి సీతారాంపురం లోని సెయింట్ పీటర్స్ హై స్కూల్ లో స్టార్ అఫ్ ఇన్స్పిరేషన్ పేరిట మంగళవారం సాయంత్రం 5 .30 గంటల నుండి 7 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు , ఈ కార్యక్రమానికి పర్యావరణ స్థిరత్వం వక్త చారు ధ్యాయని ముఖ్య అతిధులుగా ఫల్గుణి పాటశాల కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి , ప్రిన్సిపాల్ డాక్టర్ సువర్ణ ల తో కలసి స్టార్ అఫ్ ఇన్స్పిరేషన్ వరల్డ్ ఎర్త్ డే పైన విద్యార్థులకు తల్లి దండ్రులకు అవగాహనా కల్పించారు ద ఈ మేరకు చెట్ల పెంపకం, చెట్లు నాటడం, కాలుష్యం గురించి అవగాహన కల్పించడం మరియు పర్యావరణం గురించి మరింత తెలుసుకోవడం వంటివి విద్యార్థులు చిన్న నాటినుండి ఏవిధమైన చర్యలు తీసుకోవాలో ప్రోజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చారు ధ్యాయని మాట్లాడుతూ .. పర్యావరణం గురించి అవగాహన కల్పించడం మరియు పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవడానికి ప్రజలను ప్రోత్సహించడం. ఈ రోజును జరుపుకోవడం ద్వారా, విద్యార్థులలో పర్యావరణం పట్ల ప్రేమ మరియు శ్రద్ధ పెరుగుతాయి , వారు భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉంటారు. అని ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు . పర్యావరణ అవగాహనను ప్రోత్సహించడం , పర్యావరణాన్ని పరిరక్షించడానికి విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరావహించడం శుభపరిణామం అని అన్నారు ,ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు బంధువుల లకు అయన పాటశాల యాజమాన్యం తరుపున శుభాకాంక్షలు తెలిపారు , విద్యార్థులలో అవగాహన పెంచడంలో , పర్యావరణ స్పృహను ప్రోత్సహించడంలో ఈ మా ప్రయాత్నామ్ ప్రభావవంతం కాగలదని అన్నారు ఈ కార్యకలాపాలు విద్యార్థులకు పర్యావరణం, దాని సవాళ్లు, దానిని రక్షించడానికి తీసుకోగల చర్యల గురించి తెలుసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడించారు . ఈ కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా, విద్యార్థులు పర్యావరణాన్ని పరిరక్షించడంలో వ్యక్తిగత చర్యల ప్రాముఖ్యతను మరింత స్థిరమైన భవిష్యత్తును సృష్టించడంలో వారు పోషించగల పాత్రను అభ్యసించ గలుగుతారని వెల్లడించారు, ఈ కార్యక్రమానికి బోయినపల్లి ప్రాంతం లో వివిధ ప్రాంతాలకు చేందిన వివిధ పాటశాలల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గున్నారు , ముక్యంగా సాయంత్ర పొద్దుపోయిన తరువాత మ్యాజిక్ లైట్లు , %బాజుణ% స్క్రీన్ ల తో కళ్ళకు కట్టినట్లు ఆకాశంలో ఉన్నట్లు గా ఆకాశం లోని చుక్కలు ప్రక్కనే వున్నట్లుగా చూపించిన విధానం అందరిని విశేషంగా ఆకర్షించింది .



## అక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ లో ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) : పర్యావరణ నిర్వాహణ పట్ల నిబద్ధతను ప్రదర్శించేలా ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని మంగళవారం హిమాయత్ నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ చీఫ్ పాట్రన్, డెక్కన్ హెరిటేజ్ అకడమిక్ ట్రస్ట్(డీహెచ్ ఏటీ) ఛైర్మన్ ఎం.వేదకుమార్ హాజరై పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. 'ప్లాస్టిక్ ఫ్రీ జోన్' హోరాదాను నొక్కి చెప్పారు. పర్యావరణ సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి 1970వ యునైటెడ్ స్టేట్స్‌లో మొదటిసారి సెనేటర్ గేలార్డ్ నెల్సన్ జరుపుకున్నారని తెలిపారు. ప్రస్తుతం 190కి పైగా దేశాలలో ఈ వేడుకలు జరుపుకుంటున్నారని చెప్పారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద పౌర ఉత్సవాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడం, వాతావరణ మార్పు, వ్యర్థాల తగ్గింపు, మొక్కల సంరక్షణపై దృష్టి సారించడం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ రేఖా రావు, ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ ఫాతిమా ఖాజిమ్ తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మికులు హక్కుల కోసం పోరాడాలి

షాబాద్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) : షాబాద్ మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరించినట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ... ఎనిమిది గంటల పని అమలు కోసం పోరాడిన అమరవీరులను స్పందించుకుంటూ కార్మికుల హక్కులకు నాంది పలికిన మే డే ను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వాటి రద్దు కోసం కార్మికులు ఐక్య ఉద్యమాలు నడపాలని అన్నారు. కనీస వేతనం నెలకు 26000 ఇతర సదుపాయాలు కల్పించాలని ఎనిమిది గంటల పనిని కొనసాగింపు కోసం ఉద్యమాలు చేయాలని షాబాద్ మండల కేంద్రంలోని కార్మికులకు పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కలరాస్తుందని స్వాతంత్రం కంటే ముందు నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను బానిసలుగా మార్చుతున్నారని అన్నారు 8 గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానం అమలు చేస్తున్నారని ఇది నాలుగు లేబర్ కోడ్స్ ఫలితం అని అన్నారు. బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ల మేలు కోసం కార్మికుల పొట్టగొడుతూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు షాబాద్ మండల ఉపాధ్యక్షులు నరసింహ, గ్రామపంచాయతీ యూనియన్ షాబాద్ మండల కార్యదర్శి అర్జున్ ఉపాధ్యక్షులు రవి, సాయిలు ,నరసింహులు, రత్నమ్మ యాదమ్మ, లక్ష్మి, రమాదేవి బాబయ్య నర్సింలు పగులయ్య తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి హామీతో అమరణ నిరాహార దీక్షను విరమించిన సిద్దేశ్వర పటేల్

హైదరాబాద్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లకు పార్లమెంట్లో బిల్లు పెట్టి 9వ షెడ్యూల్లో చేర్చాలని, దేశ జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ గత 22 రోజులుగా ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఆజాది జేఏసీ ఛైర్మన్ బత్తుల సిద్దేశ్వర్ పటేల్ మంగళవారం విరామ విరమణ చేశారు. ఓబీసీ జాతీయ మేధావుల ఫోరం జాతీయ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయనకు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్, సూరజ్ మండల్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఏఐసీసీ ఓబీసీ ఛైర్మన్ అనిల్ జైహింద్, సుప్రీంకోర్టు న్యాయవాది డా.కెఎస్.చౌహాన్ తదితరులు సిద్దేశ్వర పటేల్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి బిల్వర్మతో జక్కని సంజయ్ బృందం చర్చలు చేసిన సందర్భంగా మంత్రి దీక్షను విరమించమని కోరారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి జనగణనలో కులగణన చేపట్టాలని, బీసీ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్లో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఆజాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగర నరహరి, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.రామ్ నర్సయ్య, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, విశ్వపతి, శివ, చతుర్భుజి, కమల్ ప్రసాద్, పాల్ తదితరులు పాల్గొన్నారు.




# అనుమతులు లేకుండా వెలుస్తున్న ఆటిజం సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) : అనుమతులు లేకుండా వెలుస్తున్న ఆటిజం సెంటర్లపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్(డిబిఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొంపల్లిలోని జైన్ ఫ్రెండ్స్ స్క్వేర్ లో చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ను నిర్వహిస్తున్న అశోకా సంస్థ బాధ్యులపై పేట్ బషీరాబాద్ పీఎస్ లో కేసు నమోదైనట్లు తెలిపారు. ఆ సెంటర్లో శిక్షణ తీసుకుంటున్న వినికిడి లోపంతో బాధపడుతున్న తన పదకొండేళ్ల పాపపై నిర్వాహకులు, శిక్షకులు చేయి చేసుకున్నారని, ఇదేమని ప్రశ్నించిన తమపై యాజమాన్యం దురుసుగా ప్రవర్తించిందని పేర్కొంటు పాప తండ్రి గత శనివారం ఫిర్యాదు చేసారన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్లు, ఆటిజం సెంటర్ల పేరుతో పుట్టగొడుగుల్లా సంస్థలు వెలిసి, అరకొర జ్ఞానంతో ట్రీట్మెంట్ అందిస్తున్నారన్నారు. తద్వారా పిల్లలకు నష్టం జరగడమే కాకుండా, కష్టపడి సంపాదించిన ధనం కోల్పోతున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు. ఇలాంటి ఆటిజం సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారని అన్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో అనుమతిలేకుండా అనేక థెరపీ సెంటర్లు అరకొర జ్ఞానంతో చేస్తున్న థెరపిస్ వలన అనేకమంది తల్లితండ్రులు మోసపోతున్నారన్నారు. అటువంటి కోవలో యూనివర్సల్ గ్లోబల్, లైవ్ వండర్ఫుల్లి వెల్, ఒరిజినల్ అండ్ గ్రేటర్ స్టార్ట్ వంటి మోసపూరిత పేర్లతో పిల్లలు జీవితాలని వారి భవిష్యత్ని ప్రమాదంలో పెడుతున్నారన్నారు. కొంతమంది తల్లితండ్రులు సమాజ సేవకులు అనేకమార్లు ప్రస్తావించడం కూడా జరిగింద అ,యినప్పటికి ఈ సెంటర్ల ఆగడాలు మాత్రం ఆగలేదన్నారు. ఇటీవల జరిగిన సంఘటన కూడా ఆలస్యంగా వెలుగులోకిరావడం ఆశ్చర్యకరం అన్నారు. ఇలాంటి బాధిత తల్లితండ్రులు అనేకమంది అవేధన ఇంకా వెలుగులోకి రావలసి ఉందన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పరిశీలన

**లబ్ధిదారుల నివాసాలను పరిశీలించిన అధికారులు**

యాచారం, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి): ఇల్లు లేక అలమటిస్తూ ఎంతగానో ఎదురు చూస్తున్నా నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వరంగా మారనుంది. యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. ఏఈ సుభాష్, సెక్రేటరీ శ్రీనివాస్, గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక కమిటీ సభ్యులు మూడేడ్ల వెంకటరెడ్డి, నేత్ర శ్రీశైలం, షాహీద్ లు గ్రామంలో పర్యటించి లబ్ధిద్దారుల నివాసాలను పరిశీలించారు. పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు ఎంపికకు సంబంధించి కమిటీ నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. పంబాల యాదమ్మ అంజయ్య దంపతుల ఇల్లు నేల మట్టం అయిందని వారికి న్యాయం చేయాలని కోరారు. అందుకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సానుకూలంగా స్పందించారని మొదటి లిస్టు లో పేరు వచ్చేలా చేయాలని కోరారు.





## ఇంటర్మీడియట్ ఫలితాల్లో సాహితీ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**కల్హేర్. 22. ఏప్రిల్.ట ప్రజా జ్యోతి:** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని సాహితీ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. బైపీసీ విభాగంలో దూదేకుల సభ 968/1000 మార్కులు, ఎన్. శ్రియ 911/1000 మార్కులతో మెరిశారు. అలాగే మొదటి సంవత్సరం విద్యార్థిని క్రైకషన్ 435/500 మార్కులు సాధించింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ ఆచారి మాట్లాడుతూ, "విద్యార్థులు చూపిన కృషి, అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. ఈ విజయాన్ని ఒక ప్రేరణగా తీసుకొని భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధిస్తామని" తెలిపారు. విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, కళాశాల యజమాన్యానికి మరియు బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. కిషన్, యాజమాన్య సభ్యులు అనిల్ కుమార్, నర్సింలు, విజయ్ కుమార్, ఉదయ్,మాణిక్ ప్రభు, బాల్రాజ్, నాగరాజ్, కలేక్, ప్రతాప్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ లో పట్లోళ్ల ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి ఘన నివాళులు



**మొయినాబాద్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి ) :** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మండల కేంద్రంలో మండలం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహేశ్వరం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, ఆధ్వర్యంలో మంగ ళవారం చిలుకూర్ ,రెడ్డిపల్లి, నక్కలపల్లి, పట్లోళ్ల ఇంద్రారెడ్డి 25 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు,

## మండలంలో ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**యాచారం, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. యాచారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 20 మందికి 9 మంది పాస్ అవ్వగా 45 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 52 మందికి 34 మంది పాస్ అవ్వగా 65 శాతం ఉత్తీర్ణత సాధించారు. గునుగల్ టీజీఎమ్మెస్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 77 మందికి 58 మంది పాస్ అవ్వగా 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎం కీర్తన 1000 మార్కులకు గాను 889, ఎంపీసీ మొదటి సంవత్సరంలో డి అరుణ్ 470 మార్కులకు 422, గున్గల్ లో ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఎస్ పూజ 470 మార్కులకు 430, బైపీసీ మొదటి సంవత్సరంలో ఏం కావేరి 440 మార్కులకు 397, సీఈసీ మొదటి సంవత్సరంలో చిట్టి 500 మార్కులకు 372, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో బి మానస 1000 మార్కులకు 979, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో టీ మేఘన 1000 మార్కులకు 933, బైపిసి ద్వితీయ సంవత్సరంలో వీ వైష్ణవి 1000 మార్కులకు 974 మార్కులు సాధించి ఫలితాల్లో తమ ప్రతిభను చాటుకున్నారు.

## గోశాల కబ్జాకు యత్నం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** గ్రేటర్ హైదరాబాద్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పక్కనే ఉన్న శివమ్మ కాలనీలోని శ్రీ రాములవారి ఆలయ పరిసర ప్రాంతంలోని గోశాల ను మాయం చేసే పనిలో నిమగ్నమయ్యారు కొందరు కబ్జాదారులు. కొన్ని సంవత్సరాల క్రితం స్థానిక ప్రజలు రామాలయం నిర్మించుకున్న తర్వాత పక్కనే సుమారు రెండు వందల గజాల స్థలంలో గోశాలను ఏర్పాటు చేసుకుని గోవులకు సేవ చేసుకుంటున్నారు. శివమ్మ కాలనీ ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో గోమాతకు సేవ చేసుకుంటుంటే జీర్ణించుకోని కొందరు అల్లరి మూకలు దేశ్ పాండే పేరు చెప్పుకుని ఆలయ ప్రాంగణంలోకి చొరబడి ఫెన్సింగ్ వేసే దిశగా సుమారు రెండు వందల గజాల భూమిలో సిమెంట్ సహాయంతో కొన్ని పైప్ లను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా రేకులతో కూడిన ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఖాజా, అతని అనుచరులు హెచ్చరించి వెళ్లినట్లు స్థానికులు మీడియా కు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానికులు, ఆలయ కమిటీ చైర్మన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఆలయ ప్రాంగణంలో చొరబడి, శ్రీరాములవారి గోశాల స్థలాలు ఖాజేయాలని చూస్తే ఊరుకునేది లేదని తెలిపారు. సదరు గోశాల భూములు కాపాడుకోవటం కొరకు ఎంతవరకైనా వెలుతామని కబ్జాదారులను హెచ్చరించారు. సిమెంట్ సహాయంతో చుట్టూ ఫెన్సింగ్ కొరకు పాతిన పైపులను కొన్నింటిని స్థానిక మహిళలు తొలగించారు. ఈ విషయంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ గోశాల భూముల రక్షణకు పాటుపడాలని స్థానిక ప్రజలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం చైర్మన్ రాంచందర్ యాదవ్, బీజేపీ నాయకులు కృష్ణ, జక్కుల అంజి, పుట్ట మోహన్, సురేష్, నడిపి ఆంజనేయులు, అమర లక్ష్మమ్మ, కె. కుమారి, పద్మ, రాణమ్మ, ఏ. కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలకు కార్మిక కర్షకులు ఐక్యం కావాలి



**యాచారం, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆ నాయకులు మేడే వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ మే ఒకటిన కార్మికుల ఏకమై మేడే జరుపుకోవాలని ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో సీఐటీయూ జండా ఎగరాలని ప్రపంచ కార్మికులు ఏకం కావాలని ప్రతి కార్మికుడు ఉద్యమ బాటలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు విరుద్ధంగా చట్టాలు తీసుకొచ్చి కార్మికునికి 12 గంటలు యజమానులకు అనుకూలంగా చట్టాలను తీసుకొస్తుందని మండిపడ్డారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిస్తే కేంద్ర ప్రభుత్వం కార్మికునికి రోజుకు నూట డెబ్బై రూపాయలు బతకడానికి చాలు అని చెప్పడం కార్మిక కర్షక లోకం శ్రమను వెక్కిరించినట్లే ఉందన్నారు. ఒకవైపు నిత్యవసర సరుకులు పెంచుతూ మరోవైపు కార్మికుల చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరగగొడుతుందన్నారు. కార్మికులు కర్షకులు అసంఘటితరంగాల అన్ని వర్గాల ప్రజలు మే డే ఉత్సవాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మే 20న దేశవ్యాప్తంగా సమ్మె ప్రకటించిందని అన్ని ప్రజా సంఘాలు ఏకమై ప్రతి కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ధరణిలో వచ్చిన అనేక సమస్యలకు పరిష్కారం చూపిస్తూ రూపొందించిన నూతన భూ భారతి చట్టం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి):** గత ప్రభుత్వం 18 లక్షల ఎకరాల భూమిని మాయం చేసి తీసుకొచ్చిన మాయదారి ధరణి చట్టాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళ ఖాతంలో వేయడం జరిగిందని, ధరణి స్థానంలో రైతులకు మేలు చేసే రైతు పక్షపాతి అయిన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.మంగళవారం గోపాల్ పేట, రేవల్లి , ఎదుల మండల రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం – 2025 అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా ఏర్పడిన సమస్యలు ఏమిటి, భూ భారతి చట్టం వల్ల కలగనున్న లాభాలు ఏమిటి అనేది తెలుసుకోవడానికి ప్రతి మండలంలో రైతులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ధరణి చట్టం ప్రకారం తహసిల్దార్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేస్తే అందులో తప్పులు ఉన్నా, ఏ సమస్య ఉన్న తిరిగి సరి చేసేందుకు తహసీల్దార్ కు గానీ, ఆర్డీఓ లేదా కలెక్టర్ కు సైతం అధికారం లేకుండా ఉండేదని గుర్తు చేశారు.అన్నదమ్ముల మధ్య గొడవలు ఏర్పడ్డాయని,సమస్యల పరిష్కారానికి సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అయినప్పటికీ చాలా సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోయాయన్నారు .ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిస్తూ భూ భారతి చట్టం తీసుకురావడం జరిగింది. సమస్యలు ఉంటే ఆర్డీఓ, కలెక్టర్ కు అప్పీల్ చేసుకునే రెండెంచెల అప్పీల్ వ్యవస్థ భూ భారతి చట్టంలో కల్పించడం చాలా కీలకమన్నారు.భూ సమస్యల పరిష్కారానికి గతంలో వెయ్యి రూపాయలు చలానా కట్టి సివిల్ కోర్టులో కేసు పెట్టాల్సి వచ్చేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కట్టకుండా,అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు.దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఏ చర్య తీసుకోకుంటే ఆటోమేటిక్ గా పరిష్కారం అయిపోతుందని తెలిపారు.భూ సమస్యలు, సర్వే చేయడానికి త్వరలో 1000 మంది సర్వేయర్ల నియామకం చేపట్టడం జరుగుతుందని,అదేవిధంగా మరో 600 మంది ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి సేవలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం రెవెన్యూ అధికారుల పై నిందలు మోపి వి.ఆర్. ఒ వ్యవస్థను రద్దు చేసిందని, భూ భారతి చట్టం ప్రకారం తిరిగి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. గ్రామాల్లో సలహా కమిటీ ఏర్పాటు చేసి రైతుల భూ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు.జిల్లాలో తిరిగి అసైన్డ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అసైన్డ్ సమస్యల పరిష్కారానికి శాసన సభ్యులు చైర్మన్ గా వ్యవహరిస్తారని తద్వారా సమస్యలు పరిష్కరించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక 26 లక్షల మంది రైతులకు రూ. 2.00 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.పేదలు అందరికీ సన్న బియ్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో రూ.3.10 కోట్ల మందికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



## ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**-గీతాంజలి కళాశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి :** ఫలితాల్లో డిస్ట్రిక్ట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన గీతాంజలి కాలేజ్ విద్యార్థులను ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చెందాలని,విద్యార్థులు ఇష్టం తో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు,మాజీ కౌన్సిలర్ తీగల సునేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్,డైరెక్టర్,కాలేజీ స్టాఫ్, కరెస్పాండంట్,విద్యార్థుల,తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో కేజీబీవీ విద్యార్థుల హవా......





**నర్వ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి :బి** నారాయణపేట జిల్లా నర్వ కేజీబీవీ కళాశాలలో చదివే ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో టాప్ ర్యాంకులు సాధించారు.నర్వ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం సిఈసి లో 962 మార్కులు పొంది నారాయణపేట జిల్లాలోనే మొదటి ర్యాంకు సాధించింది.అక్షయ 947 మార్కులతో కాలేజీ రెండో ర్యాంక్ సాధించింది. ఎం.పి.హెచ్.డబ్ల్యూ గ్రూపులో ఫస్ట్ ఇయర్ లో పి భారతమ్మ 493 మార్కులతో కాలేజ్ ఫస్ట్,వై శ్వేత 490 మార్కులతో కాలేజ్ సెకండ్ ర్యాంక్ సాధించారు.ఇదే గ్రూప్ లో సెకండ్ ఇయర్ లో జి.శ్రీజ 970 మార్కులతో కాలేజ్ ఫస్ట్ ర్యాంక్,జి మేఘన 947 మార్కులతో కాలేజీ సెకండ్ ర్యాంక్ లు సాధించారు. జిల్లాలోనే మొదటి ర్యాంకు సాధించిన బి.ఆశ్విని ని కేజీబీవీ ఎస్.ఓ.శిరీష మరియు సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.

**96% ఉత్తీర్ణత.........(ఎస్ ఓ శిరీష )**

నర్వ కేజీబీవీ లో ఇంటర్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం కలిపి మొత్తం127 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 125 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారని కళాశాల ఎస్ఓ శిరీష తెలిపారు.నర్వ కేజీబివి కాలేజీలో 96% ఉత్తీర్ణతను సాధించడం జరిగిందన్నారు.

# పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రతిభను చాటాలి

**అలంపూర్,ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని మంటిస్సోరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కె.ఎన్. వి.రవి ప్రకాష్ తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో 2024%-%25 విద్యాసంవత్సరానికి సంబంధించిన లారెల్స్ డే వేడుకలు మంగళవారం అపూర్వంగా, హర్షాతిరేకాల మధ్య ఘనంగా నిర్వహించారు. మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత, వ్యవస్థాపకురాలు కీర్తిశేసులు కళ్యాణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను శుభారంభం చేశారు. విద్యార్థుల బహుముఖ ప్రతిభను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం నిర్వహించే లారెల్స్ డేలో విద్య, క్రీడ, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు.వారి కృషికి అర్థవంతమైన గుర్తింపునిస్తూ ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా పాఠశాల యాజమాన్యం నిర్దేశించుకున్నారు. ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్, అకాడమిక్ ఎక్సలెన్స్, సబ్జెక్ట్ టాపర్స్ (ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ, మ్యాథ్స్, సోషియల్, ఐటీ), బెస్ట్ రీడర్స్, బెస్ట్ క్యాలిగ్రఫీ (తెలుగు, ఇంగ్లీష్, హిందీ), బెస్ట్ ఇంప్రూవ్ మెంట్ అవార్డులను విద్యార్థులకు అందజేశారు. క్రీడా విభాగంలో విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీసేందుకు క్రికెట్, వాలీబాల్, హ్యాండ్ బాల్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, కోకో, టెన్నీ కోయింట్, కబడ్డీ, త్రోబాల్ వంటి క్రీడలతో పాటు 100 మీటర్లు, 400 మీటర్లు, రిలే పరుగు పందెం వంటి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడ్డాయి. బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది హౌస్, బెస్ట్ ప్రిఫెక్ట్, బెస్ట్ హౌస్ ఆఫ్ ది ఇయర్ వంటి ప్రత్యేక



అవార్డులు ఆయా విభాగాల్లో మెరిసిన విద్యార్థులకు బహుమతులుగా ప్రదానం చేయడం జరిగింది. సీనియర్ ఉపాధ్యాయుల ద్వారా మెడల్స్, ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేయబడ్డాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.యన్.వి.రవి ప్రకాశ్ మాట్లాడుతూ... "ప్రస్తుతం పోటీ ప్రపంచంలో విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే పోటీల్లో పాల్గొనాలని సూచించారు. తమలోని ప్రతిభను శ్రమతో నిక్షిప్తం చేసుకుంటేనే వారు భవిష్యత్తులో సమాజంలో నిలదొక్కుకుంటారు" అని తెలిపారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి మాట్లాడుతూ... "ప్రతీ విద్యార్థి చిన్ననాటి నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు.లక్ష్యాలను సాధించేందుకు నిశ్చయ బలంతో ముందడుగు వేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాల పరిమితి కాదని, జీవన మార్గాన్ని నిర్దేశించేది" అని సూచించారు.ఈ వేడుకలో పాఠశాల డైరెక్టర్ కె.యన్.వి. రవి ప్రకాశ్, ఉపాధ్యాయ వర్గం, విద్యార్థులు విస్తృతంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**-భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి**

**-ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి**

**-ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు**

**-రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని మంత్రి పొగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.హైదరాబాద్ సచివాలయం నుంచి మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి,ఉన్నత అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు,భూ భారతి పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడు సొంత ఇల్లు నిర్మించుకునేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని,దేశంలో మరే రాష్ట్రం లో ఇంత పెద్ద మొత్తంలో సహాయం అందడం లేదని,మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని,ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు.మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు,జనాభా ఆధారంగా గ్రామాలకు,మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు.గ్రామాలు,మున్సిపల్ వార్డుల్లో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని,ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక



చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్య లో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో గృహ నిర్మాణ సామాగ్రి ధరలు అధికంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని,బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున,ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టి,నిర్మించిన మోడల్ ఇండ్ల నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా భూ భారతి చట్టం రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో అమలు చేస్తున్నామని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు,ప్రజలకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్,డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని,ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు,జిల్లా స్థాయి అధికారులపై అధికంగా ఉంటుందన్నారు.





## ఇంటర్ ఫలితాలలో సత్తచాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**-టాపర్లుగా నిలిచిన బాలికలు**

**-విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి**

**తాండూర్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి:** 2024 -25 విద్యా సంవత్సరంలో విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాలలో బాలికలు టాపర్లుగా నిలిచారు. తాండూరు మండలం జినుగుర్తి గ్రామ సమీపంలో కొనసాగుతున్న తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న 88 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ఒక్క ప్రకటనలో చెప్పారు. అలాగే ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 66 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. అందులో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులలో బైపిసి గ్రూపులో వి నందిని 429/440 మార్కులు, సిహెచ్ సంధ్య 424/440 మార్కులు సాధించగా, ఎంపీసీ గ్రూపులో ఈ పూజ 440 /470 మార్కులు, ఎం హర్షిని గౌడ్ 400/470 మార్కులు సాధించారు. అలాగే సీఈసీ గ్రూపులో జి శైలజ 473/500 మార్కులు, కే స్ఫూర్తి 443/500 మార్కులు సాధించారని చెప్పారు. రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులలో ఎంపీసీ గ్రూపులో ఏం నందిని 968/1000 మార్కులు, బి బిందు 968/1000 మార్కులు, పి పావని 933/1000 మార్కులు, బైపిసి గ్రూపులో ఎం సోని 935/1000 మార్కులు, నిహారిక 929/1000 మార్కులు, సాధించగా సిఈసి గ్రూపులో భార్గవి 842/1000 మార్కులు,ఈ శ్రీజ 840/1000 మార్కులు సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల సైతం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నామని చెప్పారు. మంచి ఫలితాలు సాధించడంలో పాఠశాల అధ్యాపక బృందం ఇతర సిబ్బంది సహకారం ఎంతో ఉందన్నారు. విద్యార్థులకు మంచి మార్గదర్శకులుగా నిలిచిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి వరకు గ్రామీణ ప్రాంతంలో



**బషీరాబాద్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి :** పదవ తరగతి వరకు గ్రామీణ ప్రాంతంలో చదువుకొని మట్టిలో మాణిక్యం సత్తా చాటిన వడ్ల సరిత ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 1000 మార్కులకు / 992 మార్క్స్ సాధించింది, వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొత్లాపూర్ బుజ్జూర్ వ డ్ల సరిత తండ్రి రమేష్ నిరుపేద కుటుంబంలో జన్మించింది కోత్లాపూర్ సిపిఎస్ లో ఐదవ తరగతి చదివి అక్కడినుండి బషీరాబాద్ మోడల్ స్కూల్ ఆరు నుండి పదవ తరగతి వరకు చదువుకొని ఇంటర్మీడియట్ కృష్ణవేణి జూనియర్ కళాశాల పివిఎన్ రెడ్డి నగర్, హైదరాబాద్ డి ఆర్ డి ఓ క్వోట సీటు వచ్చింది 2025 సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో సెకండ్ ఇయర్లో ఎంపీసీ విభాగంలో 1000 మార్క్స్ గాను 992 మార్క్స్ సత్తా సాధించడం జరిగింది. ఈ సందర్భంగా వి సరితకు స్టేట్ లెవల్లో 992 మార్క్స్ సాధించినందుకు ప్రశంసలు కురిపిస్తున్నారు సందర్భంగా తల్లిదండ్రులు గురువులు గ్రామస్తులు స్నేహితులు సంతోష వ్యక్తం చేశారు. మునుముందు కూడా ఉన్నత శిఖరానికి ఎదగాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**దోమ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** ఇంటర్మీడియట్ మార్చ్ 2025 ఫలితాలను మంగళవారం నాడు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విడుదల చేయగా ఈ ఫలితాల్లో దోమ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగింది.కళాశాల నుండి ప్రథమ సంవత్సరంలో 103 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 49 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ సంవత్సరంలో 84 మంది విద్యార్థులకు గాను 45 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ సంవత్సరంలో కళాశాల నుండి ఎంపీసీ గ్రూప్ నందు ఏ అనిల్ 942 మార్కులు, బైపీసీ నుండి జై సిద్ధార్థ 881 మార్కులు సీఈసీ నుండి నాగలక్ష్మి 802 మార్కులు, హెచ్ఈసి నుండి మహమ్మద్ జునైద్ 904 మార్కులతో ఆయా గ్రూపు నందు మొదటి స్థానాన్ని సాధించారు.అదేవిధంగా నిషాద్ బేగం 857,ఆదిత్య 849,ఎస్ నందిని 845,అరుణ 841,చేరిన్ బేగం 791,నరేష్ 895,ప్రవీణ్ 788 మార్కులు సాధించడం జరిగింది. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ నందు పి అనూష 470 మార్కులకు గాను 453 మార్కులు బైపిసి నందు వైష్ణవి 440 మార్కులకు గాను 404 మార్కులు సీఈసీ నందు 500 మార్కులకు గాను కౌసల్య మరియు రవితేజ 442 మార్కులు హెచ్ఈసీ నందు ఎం శిరీష 436 మార్కులతో ఆయా గ్రూపులకు మొదటి స్థానాన్ని సాధించారు. వీరితోపాటు డి అనూష 441 మౌనిక 421 పి శివ నీల 377 గాయత్రి 361 జై నవీన్ కుమార్ 409, శివ నీల 402 కార్తిక్ 390





నరేష్ 375 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ రూప లక్ష్మి మరియు అధ్యాపక బృందం అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ..పదవ తరగతి పూర్తి చేసినటువంటి విద్యార్థులు కళాశాలలో అందించే ఉత్తమ విద్యను అందుకోవాలని, కళాశాలలో ఉచిత అడ్మిషన్ ఉచిత పాఠ్యపుస్తకాలు స్కాలర్షిప్ సౌకర్యం మరియు అన్ని రకాల ప్రయోగశాలు సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని,అదేవిధంగా అనుభవం కలిగిన అధ్యాపకులతో బోధన అందించడం జరుగుతుందని కావున దోమ మరియు పరిసర ప్రాంతాల్లోని 10వ తరగతి పాస్ అయినటువంటి విద్యార్థులు కళాశాల నందు అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ రూప లక్ష్మి ప్రకటించారు.

## 25 ఏండ్ల పండుగ వాతావరణం,

**- బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లాలయ్య,**

**ధారూర్ ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి ):** బీఆర్ఎస్ రజతోత్సవం తెలంగాణ విజయోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా వాడవాడలా బీఆర్ఎస్ 25 ఏండ్ల పండుగ వాతావరణం ఏప్రిల్ 27న చలో వరంగల్ వేల మంది మండలం నుండి తరలివెళదాం. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం మని గ్రామ పార్టీ అధ్యక్షులు లాలయ్య అన్నారు. మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో మంగళవారం నాడు నాడు చలో వరంగల్ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్ కుమార్,గ్రామ నెంబర్ ఆనందం, పార్టీ నాయకులు నవీన్, అనంతయ్య,చంద్రయ్య,మానేయ్య,



నర్సింలు,నాగారం భీమయ్య, నర్సింలు,యాదగిరి పార్టీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# ఇంద్ర రెడ్డి సేవలు మరువలేనివి

- **కోట బాస్పల్లిలో ఘనంగా25వ వర్ధంతి వేడుకలు**
- **పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నర్సింహారెడ్డి**

**తాండూరు ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోం మంత్రి పట్లోళ్ళ ఇంద్రారెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించిన నాయకుడని తాండూరు సిటీ కేబుల్ ఎండి గొట్టిగ నరసింహారెడ్డి గుర్తు చేశారు. తాండూరు ప్రాంతానికి విడదీయరా నీ బంధం ఏర్పరచుకున్న నాయకుడు ఎంతోమందికి రాజకీయ వారసత్వం కల్పించిన నేతగా నిలిచిపోయారన్నారు. మాజీ హోం శాఖ మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సేవలు అందించిన స్వర్గీయ పి.ఇంద్రారెడ్డి 25వ వర్ధంతిని ప్రతి ఏటా ఈ ప్రాంత ప్రజల అభిమానం మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళవారం రోజు తాండూరు మండలం కోట బాస్పల్లి గ్రామంలో ఇంద్రారెడ్డికి ఘనంగా నివాళులర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ తాండూరు ప్రాంతంలో ఎందరో రాజకీయ రంగంలో రాణించడం కోసం తెలంగాణ టైగర్ గా ముద్ర వేసుకున్న ఇంద్రారెడ్డి ఎందరికో ఆదర్శనీయుడు అన్నారు . ఇంద్రారెడ్డి కార్మికుల పక్షపాతిగా పేరు సంపాదించుకుని పేద ప్రజలతో మమేకమై, నిస్వార్థంగా సేవ చేశారని పేర్కొన్నారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం ఎన్ని నీ ఇబ్బందులు ఎదురైనా ఆయనే మాకు ఆదర్శం అన్నారు. ఇక్కడి నాపరాతి గనుల తవ్వకాలలో బడా బాబుల గుత్తాధిపత్యంలో ఉండేవని వాటిని గని కార్మికుల జీవనోపాధికై నాటి ముఖ్యమంత్రి



స్వర్గీయ నందమూరి తారక రామారావు తో మాట్లాడి కోటబాస్పల్లి లోని సర్వే నంబర్ 116, మల్కాపూర్ లోని సర్వే నంబర్ 15లో మొత్తం 338-18 ఎకరాల భూమిని కార్మికులకు జీవనోపాధి కోసం హక్కు కల్పించిన నాయకుడు అన్నారు.తాండూరు నాపరాతికి ఉన్న గుర్తింపుతో పాటు వందలాదిమంది కార్మికులు స్థిరపడ్డారంటే అది కేవలం ఇంద్రారెడ్డి చలువే అన్నారు. ఈ కార్యక్రమంలో కోట బాస్పల్లి యువ నాయకుడు గొట్టిగ రాజశేఖర్ రెడ్డి, పిఆర్టియు సంఘం సీనియర్ ఉపాధ్యాయులు నాగప్ప,పార్థ సారథి,జె శ్రీనివాస్, వ్యాపారస్తులు వివి రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, మిట్టబాస్పల్లి గ్రామ పెద్దలు నరహరి, గ్రామ యువకులు బురానోద్దీన్, విగ్నేష్, గౌసోద్దీన్ తాండూరు మండలం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కురువ రాజు, కొండన్ రవి, నర్సింలు, బాలరాజ్ , సాయప్ప, సురేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల నిల్వలు లేకుండా వెంటనే తరలించండి %-% బోయిని నిర్మల జయరాజు

**కోహెడ, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** వర్షభావం కారణంగా వడ్ల నిల్వలు లేకుండా చూడాలని, తక్షణమే ఐకేపీ సెంటర్లకు వచ్చిన వడ్లను రైస్ మిల్లులకు తరలించాలని కోహెడ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజు తెలిపారు. తంగళ్లపల్లి, గుండారెడ్డిపల్లి, శనిగరం, బస్వాపూర్ గ్రామాలలోని ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆమె స్థానిక నాయకులు, రైతులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఎంతో కష్టపడి పండించిన పంట చేతికొచ్చిన తరుణంలో వర్షాల వల్ల రైతులకు నష్టం కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి," అని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరగాలన్నదే తమ లక్ష్యమని, రైతులు తెచ్చిన వడ్లను నిల్వ ఉంచకుండా వెంటనే తరలించాల్సిందిగా ఆమె సూచించారు.ప్రభుత్వం ప్రతి క్వింటల్ సన్న వడ్లకు రూ. 500 బోనస్ ప్రకటించిందని తెలిపారు. దళారులకు ధాన్యాన్ని అమ్మవద్దని రైతులను ఆమె కోరారు.రైతులకు వడ్లు తడవకుండా కవర్లు అందించాలన్న ఆమె, కొనుగోలు పూర్తయిన వెంటనే ఆ కవర్లను కార్యాలయంలో ఉంచాలని సూచించారు. ఎవరికైనా ప్రత్యేక అనుకూలతలు కాకుండా, సమానంగా చూడాలని పాలకులను ఆదేశించారు.

## గురుకుల విద్యార్థుల ఘన విజయం - ఇంటర్ ఫలితాల్లో ప్రతిభతో మెరిసిన విద్యార్థులు

**కోహెడ, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** కోహెడ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ జూనియర్ కాలేజీ (బాలురు), కోహెడలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో గొప్ప ఫలితాలు సాధించారు.కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు నిరంతర శ్రమతో ఫలితాల్లో మెరిశారు. ఇది వారి కృషికి నిదర్శనం,అని పేర్కొన్నారు.







# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**30 వేలు స్వాదినం, 9 మంది అరెస్ట్**



**హుస్నాబాద్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని 4వ వార్డులో ఒక ఇంటిపై కొంత మంది పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అయితే పోలీసులు నిర్వహించిన తనిఖీలలో పేకాట ఆడుతూ 9 మంది పట్టుబడగా వారిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారి వద్ద నుండి రూ 30 వేలు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చూస్తూ ఊరుకోబోమని వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా పల్పడినట్లు తెలిసిన వారు 100 లేదా 8712667352 నం బర్లకు సంప్రదించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## కౌడిపల్లి మహాత్మ జ్యోతిబాపూలే జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ







**కౌడిపల్లి ప్రజాజ్యోతి ఏప్రిల్ 22:** కౌడిపల్లి, తునికి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు తెలిపారు. కౌడిపల్లి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 88% విద్యార్థులు'మొదటి సంవత్సరం 80% తునికి ఇంటర్ ద్వితీయ సంవత్సరము85బీ% మొదటి సంవత్సరం 78% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. తునికి విద్యార్థు లు ద్వితీయ సంవత్సరంలో సాయిరాం 972 సీఈసీ లో , ఎస్ నవీన్ 923 బైపిసి సి గణేష్ 936 ఎంపీసీ అనిల్ 936, ఎంపీసీలొ కౌడిపల్లి మొదటి సంవత్సరంలో ఆర్ శేఖర్445 గణేష్ బైపిసి తునికి 390 చరణ్ కుమార్ బైపిసి తునికి 447 ర్యాంకు లో ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కౌడిపల్లి 44 మంది విద్యార్థులకు 35 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం 86 మంది విద్యార్థులకు 49 మంది విద్యార్థులు తునికి 72 మంది విద్యార్థులకు 56 మంది ద్వితీయ సంవత్సరానికి 86 మంది విద్యార్థులకు 73 మంది ఉతీర్ణత సాధించారని కాలేజీ ప్రిన్సిపాల్ తెలిపారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ కాలేజీ విద్యార్థులు.

**రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్దుర్తి.**

**ప్రిన్సిపల్ శ్రీనివాసులు..**

**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 22 :** మంగళవారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచడం జరిగిందని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యంగా ద్వితీయ సంవత్సరంలో 57 మంది విద్యార్థులు హాజరుకాగా, అందులో 46 మంది విద్యార్థులు పాస్ కావడం జరిగిందని, పాస్ పర్సంటేజ్ 83% . ప్రథమ సంవత్సరంలో 54 మంది విద్యార్థులు హాజరుకాగా, 47 మంది విద్యార్థులు పాస్ కావడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో పర్సంటేజ్ 87.03% వచ్చాయన్నారు . ద్వితీయ సంవత్సరంలో 1 ర్యాంక్ కొయ్యల సాత్విక 889/1000 కాలేజీ టాపర్ గా 89% ఎంపీసీ సాధించడం జరిగింది. 2 ర్యాంక్ రాట్ల అరుణ్ కుమార్ 774/1000 మార్కులు సాధించి 77.4 శాతం సిసి లో సాధించడం జరిగింది.3 ర్యాంక్ తుమ్మల స్ఫూర్తి 771/1000 మార్కులు సాధించి 77.1 బైపిసి లో సాధించి కళాశాల టాపర్గా నిలిచారు. ప్రథమ సంవత్సరంలో కళాశాల టాపర్గా 1 ర్యాంక్ బానోత్ ఇందు 449/500 సిఇసి 89.9 మార్కులు సాధించి కళాశాల టాపర్గా రావడం .2 ర్యాంక్ నూనె నరేష్ 347/440 బైపీసీలో 78.8 మార్కులు సాధించడం .3ర్యాంక్ తో రాసపల్లి మధు 338/440 బైపీసీలో 76% మార్కులు సాధించి టాపర్గా నిలవడం జరిగింది కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరిగింది. కళాశాలలో అధ్యాపకులు ఉత్తమ బోధన ద్వారా మంచి ఫలితాలు రావడం జరిగిందని ఆయన అన్నారు..









## ఇంటర్ ఫలితాలలో అపోలో కళాశాల విద్యార్థుల ప్రభంజనం

### రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను సత్కరించిన సిఐ శ్రీనివాస్

**హుస్నాబాద్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** మంగళవారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో హుస్నాబాద్ పట్టణంలోని అపోలో వొకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మీడియట్ వొకేషనల్ విభాగంలో మొదటి సంవత్సరం మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (ఎంపిహెచ్ డబ్ల్యూ) గ్రూప్ కాశబోయిన సుజాత రాణి 500 మార్కులకు గాను 493 రాష్ట్ర స్థాయి మార్కులు సాధించగా ఎలక్ట్రికల్ టెక్నీషియన్(ఈటి)లో ఎల్. ప్రవీణ్ 471, అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ (ఎసిపి)లో భూక్య శ్రీకర్ 458, లైఫ్ స్టాక్ మేనేజ్మెంట్ అండ్ డైరీ టెక్నాలజీ (ఎల్ఎండిటి)లో జింకల అనిల్ కుమార్ 450, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్)లో గుంటి వెన్నెల 406, ద్వితీయ సంవత్సరంలో ఎంపిహెచ్ డబ్ల్యూలో 1000 మార్కులకు గాను గుగులోతు ప్రవళిక 950, ఎల్ఎండిటిలో కురువమందగిరి విజయేందర్ 936, ఈటీలో గుగులోతు ప్రవీణ్ 895, ఎమ్ఎల్టీ లో భూక్య శ్రీమాన్ 840, ఎసిపిలో ఆకుల నందిని 767 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులను హుస్నాబాద్ సిఐ కోంద్ర శ్రీనివాస్ పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఇదే ఫలితాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత చదువుల్లో మంచి మార్కులు సాధించడంతో పాటు భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి కన్న తల్లితండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, చదువుకున్న విద్యాలయాలకు మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ వేముల గణేష్ తో పాటు అధ్యాపక బృందం ఉన్నారు.

## రామునిపట్ల గ్రామానికి చెందిన డింపుల్ మౌనిక 200 పైగా పాటల్లో

చిన్నకోడూర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):మౌనిక డింపుల్ డ్యాన్స్ తో జెతనకుటూ.ప్రత్యేక గుర్తింపు సంపాదించుకొని దాదాపు 200కు పైగా పల్లె పదాల పాటల్లో నటించింది.రామునిపట్ల గ్రామానికి చెందిన మౌనిక మొదట సైడ్ డ్యాన్సర్ వచ్చి డ్యాన్స్ మెళుకువలు నేర్చుకొని జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ఎంతో మంది ఆదరాభిమానాలు పొందింది. పల్లె దనం ఉట్టిపడేలా పల్లెటూరి యువతీల పాటల్లో నటిస్తూ హెూరెత్తిస్తుంది. ఇన్స్టాగ్రామ్లో రీల్స్ చేస్తూ.ముందుకు సాగుతుంది. డ్యాన్స్, యాక్టింగ్లో నాకు ఎంతో ప్రోత్సాహం ఇచ్చి నేను 200 పల్లె పదాల్లో నటించడానికి నా గురువులే కారణం. నన్ను ప్రోత్సహించిన కార్తీక్ ముదిరాజ్, హరీశ్ పటేలు రుణపడి ఉంటానని చెప్పుకొచ్చింది. ఈ సందర్భంగా డింపుల్ మౌనిక మాట్లాడుతూ నాకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తే ఇంకా మరికొన్ని పాటలలో ముందుకు వెళ్ళడం కొనసాగుతుందని అన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

### -జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 22:** దళారులను నమ్మి మోసపోవద్దు ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుంది గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,మంగళవారం నాడు సుహాసిని రెడ్డి,స్థానిక పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రాం రెడ్డి,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి లతో కలిసి మండల పరిధిలోని కొత్తపేట, తాళ్ళపల్లి తండా,శివ్వంపేట, పాంబండ, పోతులబోగూడ,మల్లుపల్లి గ్రామాలలో పర్యటించి,పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి,వెంకట్రాంరెడ్డి లు మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు.కాంగ్రెస్ వచ్చిన సంవత్సరం కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పాలనపరంగా విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని,ప్రజా శ్రేయస్సును, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి దృష్టిలో పెట్టుకొని అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని వారు గుర్తు చేశారు.రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి, అదేవిధంగా సన్నధాన్యాన్ని పండించే వారికి ఆధానంగా 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతులందరూ సన్న ధాన్యాన్ని పండించేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.ప్రజలందరూ దొడ్డు బియ్యం తినలేక అమ్ముకుంటున్నారని గుర్తించి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదప్రజలు కూడా సన్నబియ్యం తినాలానే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ధరణిని బంగాళాఖాతంలో విసిరేసి,15 రాష్ట్రాలలో మన అధికారులు, రాష్ట్ర వ్యవసాయ సంఘం నేతలు పర్యటించి,అక్కడి భూ విధానాలపై సర్వే నిర్వహించి ధరణిలో ఉన్న లోటుపాట్లను తెలుసుకొని,భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి భూభారతి చట్టాన్ని ముఖ్యమంత్రి తీసుకువచ్చారని గుర్తు చేశారు.ఎంతోమంది రైతులకు పాసుబుక్కులు లేక, భూమి మీద అధికారం లేక ఉన్నారని భూభారతి చట్టం ద్వారా ప్రతి భూ సమస్యకు పరిష్కారం లభించేలా భూభారతిని రూపొందించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ వాళ్లకు కూడా తెలుసు రాష్ట్ర ప్రభుత్వం నూటికి నూరుపాళ్ళు సంపూర్ణంగా పనిచేస్తుందని,సీఎంఓ నుంచి వచ్చిన ఆదేశాలతో ఏప్రిల్ నెలలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు.కాబట్టి ప్రజలు,రైతులు,ఆగమాగం కాకుండా ఎవరు ఏమి చేస్తున్నారో, ఆలోచించాలని,గ్రహించాలని, వాస్తవాలను తెలుసుకోవాలని సుహాసిని రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,మండల వ్యవసాయ అధికారి లావణ్య,వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,నాయకులు మాధవరెడ్డి,సొసైటీ సీఈవో మధు యాదవ్,వారాల గణేష్,సొసైటీ డైరెక్టర్లు రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో 24న నూతన చట్టం భూభారతిపై అవగాహన సదస్సు

**బషీరాబాద్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలో నవాంద్గి రైతు వేదికలో 24 వ తారీకు గురువారం రోజు ఉదయం 10:00 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టం భూభారతి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని బషీరాబాద్ మండల తాసిల్దార్ వై వెంకటేష్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ నూతన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుకు వికారాబాద్ జిల్లా ఉన్నత అధికారులు, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరుగుతుందని తాసిల్దార్ అన్నారు.భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం కీలక అంశాలు, ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి, ఈ హక్కుల రికార్డులో తప్పుల సవరణ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది, నిర్ణీత కాలంలో విచారణ ఉంటుందని అన్నారు. కాబట్టి మండలంలో వివిధ గ్రామాల నుంచి రైతు సోదరులు, సొసైటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, రాజకీయ నాయకులు, అందరు ఇట్టి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమం సభకు హాజరై అవగాహన సదస్సులో పాల్గొని భూభారతిలో ఉన్న మంచి చెడు సమస్యలపై సూచనలు సలహాలు ఇవ్వగలరు ఇట్టి సభను విజయవంతం చేయగలరని తహసిల్దార్ వై వెంకటేష్ కోరారు.

# భూ వివాదంలో వ్యక్తి పై కత్తితో దాడి

**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 22:** భూ వివాదంతో అర్థ రాత్రి సమయంలో ఇంటిపై దాడి చేసి ఓ వ్యక్తిపై మరో వ్యక్తి కత్తితో దాడి చేసిన సంఘటన ఎల్కపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెల్దుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన కనికే జయరాములు, కనికే రవి సోమవారం నాడు వ్యవసాయ పొలం వద్ద వరి ధాన్యం కోత విషయమై తగాదా పెట్టుకోవడం జరిగిందని, కనిక జయరాములు ఇంటిపై అర్ధరాత్రి సమయంలో కనిక రవి దాడి చేసి జయరాములు పై కత్తితో దాడి చేశాడు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై కుటుంబ సభ్యులు వెల్దుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు

